క్లుప్తంగా

వెంకన్నకు తిరువీధి సేవలు



ఆంజనేయ వాహనంపై స్వామివారికి తిరువీధి సేవలు నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి: ప్రాచీన పుణ్యక్షేత్రం ఉపమాక వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం స్వామివారికి ఆంజనేయ వాహనంపై తిరువీధి సేవలు నిర్వహించారు. ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు నిత్యాభిషేకాలు, అర్చనల అనంతరం ఉత్సవమూర్తులకు, గోదాదేవి అమ్మవారికి నిత్య పూజలు చేశారు. అనంతరం స్వామివారిని ఆంజనేయ వాహనంలోను, గోదాదేవి అమ్మవారిని పల్లకిలో ఉంచి తిరువీధి సేవలు నిర్వహించారు. గోదాదేవి అమ్మవారి సన్నిధిలో తిరుప్పావై 18వ పాశురాన్ని విన్నపం చేశారు. నీరాజన మంత్రపుష్పాలు, తీర్థగోష్టి, ప్రసాద వినియోగం జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు గొట్టుముక్కల వరప్రసాద్, అర్చక స్వాములు కృష్ణమాచార్యులు, గోపాలాచార్యులు, శేషాచార్యులు, రాజగోపాలాచార్యులు, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగిన ధర్నా

రాంబిల్లి: నేవీ నిర్వాసితుల ధర్నా కొనసాగుతోంది. మంగళవారం నాటికి ధర్నా 65వ రోజుకు చేరింది. వాడనర్సాపురం, కొత్తపట్నం, కొప్పుగొండుపాలెం, వాడపాలెం, నేవీ పునరావాసకాలనీ, చినకలవలాపల్లి, కొత్తపేట, గోవిందపాలెం గ్రామాల ప్రజలు ఈ ధర్నాలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జేఏసీ నాయకులు డిమాండు చేస్తూ నినాదాలు చేశారు.

జల్‌జీవన్ మిషన్‌తో తాగునీటి సమస్య పరిష్కారం



జల్‌జీవన్ మిషన్ పనులు పరిశీలిస్తున్న వాడ్రాపల్లి సర్పంచ్ నూకరాజు

మునగపాక: ప్రజల దాహార్తి తీర్చేందుకు జల్‌జీవన్ మిషన్ పథకం ఎంతగానో దోహదపడుతుందని వాడ్రాపల్లి సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు అన్నారు. గ్రామంలో జరుగుతున్న ఇంటింటికీ కుళాయి పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల్‌జీవన్ మిషన్‌తో గ్రామాల్లో తాగునీటి సమస్య ఉండదన్నారు.

భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణ చేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం (అనకాపల్లి): గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తులు భక్తిప్రపత్తులతో నిర్వహించారు. మునగపాక మండలంలోని రామగిరి కొండ నుంచి అచ్యుతాపురం మండలం జగన్నాథపురం, నరేంద్రపురం, చెర్లోపాలెం, మడకపాలెం మీదుగా తిరిగి రామగిరికి చేరుకుంది. స్వామి వారిని కొండ చుట్టూ ఊరేగించారు. జగన్నాథపురం ఎంపీటీసీ రావి నాగలక్ష్మి, శోభన్‌బాబు దంపతులు స్వామి వారితో పాటు గిరి ప్రదక్షిణ చేశారు.

రూ.18 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

చీడికాడ: జేబీపురంలో డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు మంగళవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తమ పంచాయతీకి కేటాయించిన రూ.10 లక్షలతోపాటు మరో రూ. 8 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

పింఛన్ పెంపు.. ఆనందం రెట్టింపు

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

కోటవురట్ల: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవ్వాతాతల కళ్లల్లో వెలుగులు చూడాలనే ప్రతి సంవత్సరం పింఛన్ నగదును పెంచుకుంటూ వెళుతున్నారని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కొత్తగా మంజూరైన పింఛన్ల పంపిణీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పెంపుతో అవ్వాతాతల్లో ఆనందం వెల్లివిరిస్తోందని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. మండలంలో కొత్తగా 279 మందికి పింఛన్లు మంజూరైనట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకుడు చింతలపూడి వెంకట్రామయ్య, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు, జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి, ఎంపీపీ సింగంపల్లి అప్పలనాయుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ జానకమ్మ, పార్టీ నాయకులు సిద్ధాబత్తుల ఉమాదేవి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

భోగాపురంలో..

రాంబిల్లి: జగనన్నతోనే సంక్షేమం సాధ్యమని జెడ్పీటీసీ ధూళి నాగరాజు అన్నారు. భోగాపురంలో మంగళవారం ఆయన లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. అవ్వాతాతలకు ఇచ్చిన మాట ప్రకారం జగనన్న పింఛన్ మొత్తాన్ని పెంచడం అభినందనీయమన్నారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ధూళి రమణ, సుందరపు బాబు, చందక రాజు తదితరులు పాల్గొన్నారు.



కోటవురట్లలో పింఛను మంజూరు పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

పెంటకోటలో..

పాయకరావుపేట : సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, అందుకోసం ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. కొత్తగా మంజూరు చేసిన సామాజిక పింఛన్లను పెంటకోటలో లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంను చేసుకునేందుకు మనందరం కృషి చేయాలన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

నక్కపల్లి: పింఛన్లను రూ.2750కు పెంచడం, కొత్తగా పింఛన్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా మంగళవారం చందనాడలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ తళ్ల రోహిణీ భార్గవ్, ఎంపీటీసీ సభ్యుడు గంటా తిరుపతిరావు ఆధ్వర్యంలో సచివాలయం వద్ద లబ్ధిదారులు సీఎంకు కృతజ్ఞతా కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలో ఒకేసారి 19 పింఛన్లు మంజూరు కావడం ఇదే తొలిసారి అన్నారు. ఉప సర్పంచ్ గోవిందు, వైఎస్సార్‌సీపీ నాయకులు తళ్ల అప్పలస్వామి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా రేబాకలో కొత్తగా మంజూరైన పింఛన్లను సర్పంచ్ సాదిరెడ్డి శ్రీను పంపిణీ చేశారు. రేబాక తిరుపతిపాలెం, రేవళ్లు, కొత్తూరు గ్రామాలకు 24 పింఛన్లు మంజూరు చేసిన సీఎం జగనన్నకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఎంపీటీసీ ధనలక్ష్మి, కాసు బాబు తదితరులు పాల్గొన్నారు. నెల్లిపూడిలో సర్పంచ్ సురేష్‌వర్మ, ఎంపీటీసీ తంగెళ్ల కృష్ణ కొత్త పింఛన్లు పంపిణీ చేసి సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

19 మందికి కొత్త పింఛన్లు

కోటవురట్ల: సీఎంజగన్‌మోహన్‌రెడ్డి అవ్వా తాతలకు కొండంత అండగా ఉంటూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ నగదు పెంచుకుంటూ వెళుతున్నారని సర్పంచ్ యలగడ బెన్నమ్మ, సచివాలయ కన్వీనర్ లోకవరపు బాబు అన్నారు. పీకే పల్లి గ్రామంలో కొత్తగా మంజూరైన పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. గ్రామంలో కొత్తగా 19 మందికి పింఛన్లు మంజూరైనట్టు తెలిపారు.



కొత్తగా మంజూరైన వారికి పింఛన్లు పంపిణీ చేస్తున్న చిక్కాల రామారావు



పీకే పల్లిలో కొత్త పింఛన్ అందిస్తున్న సర్పంచ్ బెన్నమ్మ

తిమ్మాపురంలో..

ఎస్.రాయవరం: అవ్వాతాతలకు ఇంటికి పెద్ద కొడుకులా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మారారని జెడ్పీటీసీ కాకర దేవి అన్నారు. తిమ్మాపురం గ్రామంలో పలువురు లబ్ధిదారులకు నూతనంగా మంజూరు అయిన పింఛన్లు అందజేశారు. సర్పంచ్ కర్రి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు గుర్రం నానాజీ, సింహాద్రి, బొండా దివాణం తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపురంలో పింఛన్ నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ కాకర దేవి



చందనాడలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్, ఎంపీటీసీలు

సంక్షేమమే ఈ ప్రభుత్వానికి సర్వస్వం

- గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు
- ప్రజా సమస్యలపై ఆరా

ఎస్.రాయవరం: సంక్షేమ పథకాల అమలుతో పాటు ప్రజల సమస్యల పరిష్కారంలోనూ ప్రభుత్వం దూసుకుపోతోందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొత్తరేవుపోలవరం సచివాలయం పరిధిలో రేవుపోలవరం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఎమ్మెల్యే ప్రభుత్వ పథకాల అమలు తీరును తెలుసుకున్నారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు గ్రామ పంచాయతీలకు కలిపి ఒకే ఒక్క రక్షిత మంచినీటి పథకం ట్యాంకు ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేయడంతో పాటు అదనపు ట్యాంకు నిర్మాణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మత్స్యకారుల చేపల వేట తీరును తెలుసుకున్నారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకార భృతి అందించామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం రూ. 10 వేల రూపాయలు భృతి ఒక్కొక్కరికి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు మాతా గురునాథ్‌రావు, సర్పంచ్‌లు చోడిపల్లి అనూరాధ, మల్లే లోవరాజు, మైలపల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, చోడిపల్లి రమణ, గోవిందు, అద్దేపల్లి నూకునాయుడు, వెంకటరమణ, చల్లపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రేవుపోలవరంలో లబ్ధిదారుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు



గడప గడపకూ కార్యక్రమంలో మత్యకారుల వలలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఎస్.రాయవరం: రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. తిమ్మాపురం గ్రామంలో రైతు భరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు భరోసా నగదు అందివ్వడం, ఖరీఫ్, రబీ సీజన్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపడుతోందన్నారు. రైతులకు అధికారులు నిత్యం అందుబాటులో ఉండేందుకు సచివాలయానికి ఒకటి చొప్పున రైతు భరోసా కేంద్రాలు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాకర దేవి, పెనుగొల్లు కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దోసపాత్రుని హనుమంతరావు, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, మత్యకార సంఘ జిల్లా అధ్యక్షుడు మాతా గురునాథరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, మందగుదుల వెంకటరమణ, వ్యవసాయాధికారి సౌజన్య, వెలుగు ఏపీఎం జి.శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

తక్షణ సాయం అందజేత

కోటవురట్ల: ఆర్తులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ పెద్ద మనసును చాటుతూనే ఉంటారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్ఎస్ సీతారామరాజు అన్నారు. రాట్నాలపాలేనికి చెందిన పెదపూడి రిశాంత్ బాబి వివేక్ అనే బాలుడు సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధితో బాధపడుతూ చికిత్స భారంగా ఉండడంతో తల్లిదండ్రులు నర్సీపట్నం బహిరంగ సభలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి తమ గోడు చెప్పుకున్నారు. వెంటనే ఆయన చికిత్సకు భరోసా ఇచ్చారు. ఈమేరకు తక్షణ సాయంగా రూ.లక్ష చెక్‌ను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. సీతారామరాజు మాట్లాడుతూ విజయవాడలోని ఆస్పత్రిలో ప్రభుత్వమే చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాంబాబు పాల్గొన్నారు.



బాలుడి చికిత్సకు రూ.లక్ష చెక్ అందిస్తున్న సీతారామరాజు

ఒంపోలు అభివృద్ధికి అంతా సహకరించాలి

మునగపాక: ఒంపోలు గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సచివాలయ కన్వీనర్ నరాలశెట్టి సూర్యనారాయణ కోరారు. సర్పంచ్ గండ్రెడ్డి సూరిబాబు అధ్యక్షతన మంగళవారం సచివాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామానికి అవసరమయ్యే మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టనున్న పనులకు గ్రామసభలో తీర్మానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొద్దపు శ్రీరామమూర్తి, వీఆర్వో జోగినాయుడు, పలు శాఖల అధికారులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఒంపోలు సచివాలయ కన్వీనర్ సూర్యనారాయణ

జన్మభూమికి హాల్ట్ కల్పించండి



విశాఖ డీఆర్‌ఎం కార్యాలయం వద్ద వినతిపత్రంతో గంగబాబు

కోటవురట్ల: నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్‌లో జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు హాల్ట్ ఏర్పాటు చేయాలని బీజేపీ అనకాపల్లి పార్లమెంట్ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నగిశెట్టి గంగబాబు కోరారు. ఈ మేరకు విశాఖలోని డివిజనల్ రైల్వే మేనేజర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్, నల్గొండ, గుంటూరు తదితర ప్రాంతాలకు వెళ్లాలంటే తుని వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలకులు నిర్మించిన ఈ రైల్వే స్టేషన్‌కు గుర్తింపు తీసుకురావాలని కోరారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి

మాకవరపాలెం: రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం వైద్య సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలందించాలన్నారు. ప్రజలకు వైద్యం చేరువ చేసేందుకే ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. అనంతరం ఎంపీపీని సీహెచ్‌వో రమేష్, సిబ్బంది సత్కరించారు.

డిజిటల్ విద్యకు ప్రభుత్వం శ్రీకారం

నర్సీపట్నం: విద్యా విధానంలో ప్రభుత్వం విప్లవాత్మకమైన మార్పులను తీసుకువస్తుందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ తెలిపారు. స్థానిక బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులకు బైజూస్ ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా డిజిటల్ విద్య బోధన అమల్లోకి వచ్చిందన్నారు. ప్రిన్సిపాల్ ఎల్.సునీత, వైస్ శైలజ, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలేకు నివాళి



సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆవరాజాం ప్రాథమికోన్నత పాఠశాలలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు సబ్బవరపు నూకరాజు, వత్సవాయి లక్ష్మి, ఎన్. శ్రీనివాసరాజు, జీఎస్ ప్రకాష్, మారిశెట్టి వెంకటప్పారావు, నీరజ తదితరులు పాల్గొన్నారు.

గుర్రాజుపేట పాఠశాలలో..

ఎస్.రాయవరం: మహిళా ఉపాధ్యాయులతో విద్య మరింత వృద్ధి చెందుతుందని ఏపీటీఎఫ్ మండలాధ్యక్షుడు కేకేఎల్ఎన్ ధర్మారావు అన్నారు. గుర్రాజుపేట పాఠశాలలో మంగళవారం భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైయిన సావిత్రిబాయిపూలే జయింతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపురం పాఠశాలలో..

యలమంచిలి : మండలంలో పురుషోత్తపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయిపూలే జయంతి నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణ, ఎస్ఎన్ నానిబాబు, ఆర్. సుజాత, బి.అనురాధ, నస్రీన్, ఎం.సంధ్యారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.



గుర్రాజుపేటలో మహిళా ఉపాధ్యాయురాలిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



పురుషోత్తపురం పాఠశాలలో పూలే జయంతిలో పాల్గొన్న ఉపాధ్యాయులు

రూ.22 లక్షలతో ఆర్బీకే పనులు ప్రారంభం

రోలుగుంట: బి.బి.పట్నం పంచాయతీలో ఆర్బీకే నిర్మాణానికి సర్పంచ్ విశ్వేశ్వరరావు భూమి పూజ చేసి మంగళవారం పనులు ప్రారంభించారు. దీని నిర్మాణానికి రూ.22 లక్షలు మంజూరయ్యాయి. ఇక్కడ భవనం ఏర్పాటు వల్ల వ్యవసాయశాఖ పరమైన పనుల కోసం మండల కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

గొలుగొండ: చోద్యం జెడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి(ఆదినారాయణ), వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, పుత్తడిగైరంపేట, లింగంపేట, గాదంపాలెం సర్పంచ్‌లు పత్తి రమణ, తోకల సంతోష్, నల్లబెల్లి శ్రీనివాసరావు, హెచ్ఎం రత్నాజీ, నాయకుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం అందిస్తున్న కార్యకర్త

కోటవురట్ల: కె.వెంకటాపురంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పాలు, చిక్కీలు, గుడ్లు అందజేసి పోషక విలువలు కలిగిన ఆహారంపై అవగాహన కల్పించారు. మన ఇంట్లో లభించే కూరగాయలు, పప్పు దినుసులతోనే తక్కువ ఖర్చుతో పోషకాహారాన్ని తయారు చేసుకోవచ్చన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త కాళ్ల భాస్కరి, గుడాల సత్యవతి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మెలిపాకలో..

మునగపాక: పోషక విలువలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందించాలని మెలిపాక సచివాలయ కన్వీనర్ గుంట్ల అప్పారావు కోరారు. మంగళవారం ఆయన స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రంలో పిల్లల సంఖ్యతో పాటు వారికి అందించే ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలు, బాలింతలు, గర్భిణులకు మెరుగైన సేవలందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.



మెలిపాక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సచివాలయ కన్వీనర్ అప్పారావు

మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

మాడుగుల/మాడుగుల రూరల్: గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పథకాలు అందేవని, ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా ఇస్తున్నారని జెడ్పీటీసీ కిముడు రమణమ్మ, వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజరామ్ అన్నారు. సర్పంచ్ గనుతూరు ధార మల్లేశ్వరిచిన్ని అధ్యక్షతన మంగళవారం జాలంపల్లి గ్రామసభ నిర్వహించారు. కొత్తగా మంజూరైన పది మందికి పింఛన్లు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు బోర అప్పలనాయుడు(చిన్న), సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గొలుగొండ: గ్రామ పంచాయతీలో తాగునీటి, విద్యుత్, డ్రైనేజీ వ్యవస్థ మెరుగునకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కసిపల్లి అప్పారావు, కార్యదర్శి రమణ తెలిపారు. మంగళవారం గొలుగొండ గ్రామసభకు వార్డు మెంబర్లు, అధికారులు, గ్రామస్తులు హాజరయ్యారు. పంచాయతీ అభివృద్ధికి అధికారులు, ప్రజలు సహకరించాలన్నారు.

రోలుగుంట: సర్పంచ్ శెట్టి సంధ్య అధ్యక్షతన నిండుగొండ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చిరంజీవి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఘనంగా సారె ఊరేగింపు

- ఆకట్టుకున్న మేళతాళాలు, నృత్యాలు



సారె ఊరేగింపులో మహిళలు

రావికమతం: స్థానిక శివాలయంలో సోమవారం రాత్రి వేంకటేశ్వర స్వామివారి కల్యాణ మహోత్సవం కమనీయంగా నిర్వహించారు. మంగళవారం సారె సమర్పించారు. తొలుత ఇంటింటి నుంచి ఒక రకం మిఠాయి చొప్పున పలువురు మహిళలు పళ్లాల్లో తీసుకొచ్చారు. మేళతాళాలు, డప్పుల వాయిద్యాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని స్వామివారికి సమర్పించారు. అదే సమయంలో పద్మావతి కళామండలి సభ్యులు కోలాటం పలువురిని ఆకట్టుకుంది.